



# కలలన్నీ పండాయి

● వంగర పరమేశ్వరరావు ●

నిండు పున్నమి చంద్రుడు లోకమంతా వెన్నెల కాంతిని విరజిమ్ముతున్నాడు.




గదిలోని మంచంపై కూర్చొని కిటికీలో నుండి వెన్నెల సోయగాన్ని తిలకిస్తున్నాడు రఘు.

శోభనం మంచంపై చల్లిన మల్లెలు కమ్మని పరిమళాన్ని గుభాళిస్తున్నాయి.

ఎంతో కాలం నుండి ఎదురు చూస్తున్న క్షణాలు... కొద్ది నిముషాలలో రఘుని వరించబోతున్నాయి.

ఎన్నో తీయని ఊహలతో తేలిపోతూ తన్మయత్వంతో ముసిముసి నవ్వులు నవ్వు కుంటున్నాడు.

ఎంతో మందిని చూశాడు. ప్చ్... ఎవరూ తన కంటికి నచ్చలేదు. తను కోరుకున్న ఒంపు—సొంపులు ఎవరిలోనూ కన్పించలేదు. కానీ రాణి అందాన్ని చూసిన అతని కళ్ళు చెదిరిపోయాయి.

పెద్ద పెద్ద కళ్ళు... చంద్రబింబంలాంటి గుండ్రటి ముఖం... మొనదేలిన ముక్కు... మధువు లొలికే పెదాలు... ఎగిసిపడే యవ్వన బింకాలు... విల్లులా ఒంపులు తిరిగిన ఒళ్ళు... ఎక్కడికక్కడ పొదిగినట్లుంది రాణి సౌందర్యం.

పెళ్ళి చూపుల్లో రాణి విసిరిన తొలి చూపు రఘుని మంత్రముగ్ధుణ్ని చేసింది. ఆమె చూపులోని మెరుపు అతణ్ని పిచ్చివాణ్ని చేసింది.

'ఆ చూపు కలకాలం తనసొంతమైతే...! మనసు నిండా ఆమె రూపమే నిండిపోయింది. పెళ్ళాడితే ఆమెనే పెళ్ళాడాలని నిర్ణయించుకున్నాడు. అతని స్వప్నం ఫలించింది.

రాణి అందాన్ని తల్చుకుంటుంటే గర్వంతో రఘు ఛాతి ఉప్పొంగింది.

ఎన్నో మధుర ఊహలతో శోభనం గదిలో ఉవ్విళ్ళూరుతున్న రఘుకి అంతరాయం కలిగిస్తూ... కిర్రున చిన్న శబ్దం చేస్తూ తలుపు కదిలింది.

కోటి ఆశలతో అతని కళ్ళు వాకిలివైపు చూశాయి.

పాలగ్లాసుతో తలవొంచుకుని లోపలికి అడుగు పెట్టింది. అతని అందాలరాశి రాణి.

రఘు కన్నార్పకుండా రాణి అణువణువును పరిశీలిస్తున్నాయి.

కిసుక్కున నవ్వుకుంటూ ఎవరో తలుపులు వేసినచప్పుడు అతని చెవులను సోకలేదు.

రాణి అందాన్ని చూస్తున్న కొద్దీ రఘు ఒళ్ళంతా వేడెక్క సాగింది. చిలిపి తలపులు అతన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

రాణి ఒక్క అడుగు కూడా ముందుకు వేయకుండా బొమ్మలా నిలబడే వుంది. ఆమెలో ఎలాంటి బిడియం లేదు. తడబాటులేదు. ఆమెను చూసి 'ఆ గడుసరే... అనుకున్నాడు రఘు.

●●●

**ఆమెలో అగ్ని రాజుకుంది. కొంటెగా నవ్వుతూ అతన్ని గుండెలపైకి లాక్కుని...**

●●●

**పెళ్ళి చూపుల్లో రాణి విసిరిన తొలి చూపు రఘుని మంత్రముగ్ధుణ్ణి చేసింది.**

కాలం కాస్త వేస్ట్ అవుతోందన్న ఆలోచన గుర్తుకు రాగానే వివాల్న మంచంపై నుండి లేచి రాణి దగ్గరకు వచ్చాడు.

ఆ సమయంలో ఆమెతో మాట్లాడటం అనవసరం అనుకున్నాడు. దానివల్ల ఎలాంటి ప్రయోజనం లేదనుకున్నాడు.


రాణి దగ్గరకు వచ్చి నిలబడ్డాడు. ఆమె జడలోని మల్లెల పరిమళం అతనిలోని కోర్కెను నిద్రలేపసాగాయి.

ఆవేశం ఆపుకోలేక ఆమె పెదవులను గాఢంగా చుంబించపోయాడు. ఆమె ముఖం వెనక్కి తీసుకుంది. కౌగిలించుకోబోతే ప్రక్కకు తప్పుకుంది. రఘుచేసే ప్రతీ చర్యనూ ప్రతిఘటించింది.

రఘు నిరుత్సాహంతో నీరుకారి పోయాడు. క్షణక్షణానికీ అతనిలో విసుగు, కోపం పుట్టుకొచ్చాయి. అలాంటి క్షణాల్లో చిరాకుపడితే ఫలితం శూన్యమనుకొని... ఓర్పుతో శతవిధాల ఆమెను వశం చేసుకోవటానికి ప్రయత్నించాడు.

లేడిలా తప్పించుకుంటున్న రాణిని ఏమీచేయలేకపోయాడు.

కొంతమంది మొదటిరాత్రి భయపడతారనే సిద్ధాంతానికి కట్టుబడి తనలో పొంగిన కోర్కెను



బలంగా అణచుకున్నాడు.

రాణిసౌందర్యాన్ని గుటకలు మింగుతూ చూస్తూ నిరాశతో మొదటిరాత్రి గడిపేశాడు.

శోభనం మూడు రాత్రులూ రఘుపడ్డ యాతన అంతా ఇంతా కాదు.

★★★★

పెళ్ళైన తర్వాత భర్త చిత్రహింసలకీ, అత్తమామల ఆర్డర్లకి బలైపోయిన తన ప్రియ స్నేహితురాలి దుఃఖగాథ గుర్తొచ్చింది సీతకి. వరకట్నం పేరు



## హ్యాట్రిక్ హీరో

ప్రతిభ ఉన్న కళాకారుడికి తాత్కాలికంగా కొన్ని అడ్డంకులు ఎదురైనా ఒకనాటికి తన గొప్పతనాన్ని తప్పకుండా నిరూపించుకోగలడు. అది నిజం. సుమన్ విషయంలో అదే జరిగింది. అతను నటించిన పరువు—ప్రతిష్ఠ, రెండిళ్ళ పూజారి, బావ—బావమరిది చిత్రాలు వరుసగా హిట్ అవ్వడంతో అతను మళ్ళీ పెద్ద నటుల లిస్ట్‌లోకి వెళ్ళిపోయాడు. ప్రస్తుతం అతను నటిస్తున్న చిత్రాలను బట్టి సెకండ్ హ్యాట్రిక్ కూడా సాధిస్తాడని అంటున్నారు.

తో ఆడవాళ్లకు జరుగుతున్న అన్యాయాన్ని చూసి చలించిపోయింది.

'ఆడదాన్ని ఆటబొమ్మగా వేసి, పైశాచిక ఆనందం పొందడం కోసం మగవాళ్ళు వేసే ఎత్తుగడే... పెళ్ళంటే! అన్నది రాణి మనసులోని అభిప్రాయం.

స్త్రీని ఒకభోగ వస్తువుగా మాత్రమే పరిగణించే మగవాళ్లపట్ల విహ్యాభావం చోటుచేసుకుంది ఆమెలో.

అందుకే తను మాత్రం పెళ్ళికి దూరంగా వుండాలని నిశ్చయించుకొంది. అదేమాట తల్లి దండ్రులతో చెప్పింది.

"పెళ్ళింటూ వేసుకోపోతే నా శవాన్ని చూడటం ఖాయం... అని తల్లి గుడ్లనీరు కుక్కుకుంటూ చెప్పింది.

"అలాంటి నిర్ణయం తీసుకునే ముందు మా గొంతులో గుక్కెడు విషంపోసి తీసుకో... అని తండ్రి హెచ్చరించాడు.

రాణికి ఏమీపాలు పోలేదు. తననెవరో బలవంతాన అగాధంలోకి తోసేస్తున్నట్లు భయపడింది.

చివరకు తల్లిదండ్రుల మాట కాదనలేక తన ఆలోచనలన్నిటిని తనలోనే దాచుకొని అయిష్టంగా పెళ్ళికి ఒప్పుకుంది.

మొదటిరాత్రి కామంతో తహతహలాడే భర్తను చూసి సహించలేకపోయింది. సెక్స్‌పట్ల తెలిని జుగుప్సచోటు వేసుకొంది.

తన అందాన్ని చూసి కామించి వేసుకున్నాడు తప్ప తన మనసు, అభిప్రాయాలతో అతనికి పనిలేదని సందేహించింది భర్త ప్రవర్తనచూసి.

ప్రేమకు పరాకాష్ట కామం కారాదని ఆమె వాదన.

కొద్దిరోజుల తర్వాత భార్యను తీసుకుని తను జాబ్ చేస్తున్న చోటికి బయల్దేరాడు.

అలా కొన్ని నెలలు గడిచాయి. రాణిలో మార్పే మీరాలేదు.

రఘులో రోజురోజుకి మార్పువస్తోంది. తన తొందరపాటువల్లే ఇలా జరిగిందని తెలుసుకున్నాడు.

ప్రముఖ వారపత్రిక డాక్టరుగారి సలహాలు చూశాడు. అతనిలో ఆశాకిరణం మెరిసింది. తన సమస్యను తెలియజేస్తూ పరిష్కారం కొరకు ఉత్తరం రాశాడు.

కొన్ని వారాల తర్వాత అతని ప్రశ్నకు జవాబు పత్రికలో ఇలా వచ్చింది.

"కొంతమంది స్త్రీలలో తరచూ ఇలాంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. దీనికి కారణం పరిసరాల ప్రభావం, తమచుట్టూ వున్న మనుషుల ప్రభావం వీళ్ల మనసుల్లో చోటుచేసుకుని చెరగని ముద్ర వేస్తాయి.

మగవాళ్ళందరూ స్త్రీల శీలాన్ని దోచుకుని,




తెల్లమచ్చలు

30 గంటలలోనే తెల్లమచ్చలు మార్పుచెందడం ప్రారంభం మరియు సహజమైన శరీరపు రంగులోనికి మారుతుంది. 7 రోజులకు మందు ఉచితం.

Add: RANI AYURVED (H.A.W.M)
P.O. KATRI SARAI (GAYA)

నెరసిన జుట్టు

ఆయుర్వేద వైద్యం పూర్తిగా నెరసిన జుట్టును కూడా మామూలు రంగులోనికి తెస్తుంది. తెల్లని జుట్టు నల్లని జుట్టుగా మారుతుంది. జుట్టు రాలడాన్ని అరికడుతుంది. వైద్యం కోసం వెంటనే వ్రాయండి. ఒకసీసా రూ. 25/- మూడుసీసాలు రూ. 70/-

Add: RANI AYURVED (H.A.T.M)
P.O. KATRI SARAI (GAYA) INDIA



దాంపత్యజీవితాన్ని ఆనందించండి

బాల్యంలో చేసిన పొరపాట్లకు లేక మరి ఏ ఇతర కారణాలకు గాని లోనై సిగ్గుతో మీ బలహీనతను ప్రదర్శించలేక దాంపత్య జీవితంలో ఎటువంటి ఆనందభరితమైన సుఖాన్ని అనుభవించలేకపోతున్నారా? అయితే రహస్యమైన మీ జబ్బుయొక్క పూర్తి వివరాలను వ్రాయండి. దాంపత్య జీవితంలో గల నిజమైన సుఖాన్ని అనుభవించేందుకు సలహాలను పొందండి.

Add: RANI AYURVED (H.A.G.M)
P.O. KATRI SARAI (GAYA)

బానిసలుగా చేసుకోవటానికే పుట్టారనే మూఢ భావంలో కొట్టుకుపోతుంటారు వీళ్ళు.

సెక్స్ అనేది మానవ జీవితంలో ఒకభాగం. స్త్రీ పురుషులకు సంబంధించిన సమానమైన విషయం.

ప్రతిదానికీ ఒక పరిధి వుంటుంది. దానిని ఆ పరిధిదాటి పోకుండా చూడాలే తప్ప అసలు దాని పుట్టుకనే రూపుమాపాలనుకోవటం హేయమైన ప్రక్రియ.

ప్రతివారూ తమ పుట్టుకకి కారణమేమిటని ఆలోచిస్తే సమాధానం దొరకగలదు... ఇలారాస్తూ తను ఏమి చేయాలో, ఎలా చేయాలో వివరిస్తూ డాక్టరు గారు ఇచ్చిన సమాధానం రఘులో మానసోత్సాహాన్ని ఇచ్చింది.

★★★★

ఒకరోజు స్నానానికి వెళ్లి బాత్‌రూంలో కాలు జారి పడింది రాణి. కాలుబాగా వాచి నొప్పి చేసింది. మనిషి సహాయంలేనిదే నడవలేని పరిస్థితి ఏర్పడింది.

రఘు ఆఫీసుకి సెలవుపెట్టి , డాక్టరుకి చూపించి మందులు వాడుతున్నాడు. తనే అన్ని సపర్యలు చేస్తున్నాడు రాణికి.

ఇలాంటి సమయంలో విసుక్కుంటూ భార్యను పట్టించుకోని భర్తల కథలను తను ఎన్నో విన్నది. మగవాళ్ళమనే 'అహంకారం తో వాళ్ల నీచ ప్రవర్తనను చూసింది. కానీ రఘులో అలాంటి లక్షణాలేవీ ఆమెకు కన్పించలేదు. అతనిలో ఏర్పడిన మార్పును గమనిస్తూనే వుంది. అతనిపట్ల జాలి చోటుచేసుకుంది ఆమె మనసులో. అయినా అతన్ని పూర్తిగా నమ్మలేదు.

"ఎందుకు మీకింత శ్రమ. ఇంటికి ఉత్తరం రాయండి. ఎవరైనా వస్తారు అన్నది రఘుతో.

'అలాగే... అంటాడని దాంతో అతని రంగు, తన పట్ల వున్న ప్రేమ బయటపడుతుందని ఆమె ఆలోచన.

"నాకిష్టంలేదు. నీకు సేవ నేనే చేయాలనుకున్నాను. జీవితాంతం కలిసి నడుమకోవాల్సింది మనం... అని శాంతంగా జవాబిచ్చాడు.

రాత్రింబగళ్ళు నిద్రమేల్కొని జాగ్రత్తగా మందులు వాడాడు. డాక్టరు ఇచ్చిన తైలం తనే కాలికి రాసాడు.

తనకోసం నిద్రాహారాలు మానుకుని, కంటికి రెప్పలా ప్రేమగా చూసుకుంటున్న భర్తను చూసి రాణి మనసు ఆర్ద్రమయింది.

ఇన్నాళ్ళూ తన మనసులో నిర్మించుకున్న అనుమానపు గోడలు బీటలు వారసాగినవి రాణిలో.

●●●

**ఆవేశం ఆపుకోలేక ఆమె పెదవులను గాఢంగా చుంబించబోయాడు.**

●●●

రఘుపై ఆమెకు ఎనలేని ప్రేమానురాగాలు ఒక్కసారిగా పెల్లుబికాయి. రాణికి మానసికంగా, శారీరకంగా స్వస్థత చేకూరింది.

★★★★

లోకమంతా పండువెన్నెలను మత్తుగా వెదజల్లుతున్నాడు చంద్రుడు.

రాణి జడలో మల్లెలు తురుముకొని చక్కగా ముస్తాబైంది.

అనురాగాన్ని వర్షిస్తున్న కళ్లతో భర్త ఎదపై వాలింది.

రఘు ఆశ్చర్యపోయాడు ఊహాతాత్పరిణామానికి.

ఆమెలో అగ్ని రాజుకుంది. కొంటెగా నవ్వుతూ అతన్ని గుండెల పైకి లాక్కొని ఊపిరి సలపనివ్వకుండా ముఖాన్ని ముద్దులతో ముంచెత్తింది.

ఆమె ప్రతీచర్య అతడి నరనరాన్ని తట్టి లేపాయి.

ఆమె బరువైన గుండె ఎత్తులు అతని మగసిరిని సవాల్ చేశాయి. రఘు చేతులు ఆమె ఎత్తు పల్లాలపై లయబద్ధంగా నాట్యం చేశాయి. ఆర్తితో, ఆబగా సీతను ఆక్రమించాడు.

ఆమెలోని అపోహలన్నీ దగ్ధమైపోసాగాయి.

సన్నని, తీయని బాధతో మూల్గుతోంది రాణి. ఆమెలోని యవ్వన సంపదనంతా కొల్లగొట్టేస్తున్నాడు రఘు.

రాణి అతనిలో పూర్తిగా ఇమిడిపోయింది.

రెండు శరీరాలు ఏకశరీరంగా మారాయి.

కొన్ని నిముషాలసేపు నిశ్శబ్దం వాళ్ళిద్దరికి కాపలా కాసింది.

"ఇన్నాళ్ళూ మిమ్మల్ని లేనిపోని అనుమానాలతో హింసించాను. క్షమించండి!...

"మనలో మనకు క్షమాపణలేమిటి...

"ఎన్నో అపోహలతో ఎంతో సుఖం పోగొట్టుకున్నాను

"నేటితో నాకలలన్నీ పండాయి....

"తప్పు తప్పు... మన కలలన్నీ పండాయి.

"ఊ...

"ఆ...

అతలా రఘును పెనవేసుకుంది రాణి. ●


## అపూర్వశక్తిగల ఉంగరం

మీరు ఇప్పుడూ నిరాశచెందకండి. శుభముహూర్తంలో గ్రహానుసారం తయారుచేయబడిన ఈ తాంత్రిక ఉంగరం ధరించడం వలన కోరుకున్న స్త్రీ లేదా పురుషుని వశం చేసుకునే వీలుంది. కఠిన హృదయులు కూడా మీ వశంలోకి వచ్చి, మీ అడుగు జాడలలో నడుచుకుంటూ మీ ఆజ్ఞను శిరసావహిస్తారు. ఇష్టపడినవారితో వివాహం జరుగుతుంది. ఉద్యోగం దొరుకు తుంది. ప్రేతాత్మలతో మాట్లాడవచ్చు. కోర్టులో గెలిచే అవకాశం ఉంది. పరీక్షలలో ఉత్తీర్ణులవ్వవచ్చును. వ్యాపారంలో లాభం వస్తుంది. దుష్టగ్రహాలు శాంతిస్తాయి. జీవితం సుఖశాంతులతో నడుస్తుంది.

ఈ తాంత్రిక ఉంగరం యొక్క వెల రూ. 51/-24 గంటలలో వెంటనే ప్రభావం చూపిస్తుంది. మీ పేరు ప్రకారం అష్టధాతువులతో తయారుచేయబడుతుంది. చాందీవారి ప్రత్యేక సికిందర్ ఉంగరం వెల రూ. 101/- తపాలా ఖర్చులు అదనంగా చెల్లించవలసి ఉంటుంది. ఈ ఉంగరాల ప్రభావం ఎప్పుడూ తప్పుగా పనిచేయదు. వీటి ప్రభావం సరిగా కనుక లేకుంటే మీరు చెల్లించిన మూల్యానికి రెట్టింపు వాపసు చేయబడుతుంది. ఇది వాస్తవం కాదని నిరూపించగల్గినట్లయితే అట్టివారికి రూ. 1000/- నగదు రూపములో ఇవ్వబడుతుంది. ఒకసారి వాడి చూడండి మీకే తెలుస్తుంది.

V.P.P.ద్వారా తెప్పించుకునే చిరునామా:

DADHICHI ASHRAM (M)

P.O. Maira Barith (GAYA)